విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 22, మే 2023

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం శుభకరమైన విషయం

- ఘనంగా అంబేద్కర్ విగ్రహం భూమి పూజ కార్యక్రమం
- గ్రామంలో ఐక్యమత్యముగా పాల్గొన్న దళితులు
- ముఖ్య అతిథులుగా కూడేరు ఏఎస్ఐ రామానాయుడు
- ఎంఆర్‌పిఎస్, విహెచ్‌పిఎస్, సీపీఐ, సీపీఎం, జిల్లాస్థాయి దళిత సంఘాల నాయకులు

విశాలాంధ్ర - కూడేరు : మండల పరిధిలోని కలగళ్ల గ్రామం నందు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ అంగరంగ వైభవంగా ఆదివారం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కుమారుడు భాస్కర్ రెడ్డి కూడేరు ఏఎస్ ఐ, రామానాయుడు, గ్రామ కానిస్టేబుల్ నరసింహులు, ఎంపీటీసీ భర్త హనుమంత రాయుడు, కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కొరకు భూమి పూజలో పాల్గొనడం జరిగినది, దళిత సంఘాల జిల్లా నాయకులు ఎమ్మార్పీఎస్ రాజు, లక్ష్మన్న, పసులూరు ఓబులేష్, సీపీఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, సీపీఎం నాయకులు కృష్ణమూర్తి, విహెచ్‌పిఎస్ జిల్లా నాయకుడు కలగళ్ల ముత్యాలు గ్రామ పెద్దలు గ్రామ దళిత యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ బాబా అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేయడం ఎంతో కలగళ్ల గ్రామంలో ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం చాలా శుభకరమైన విషయమని మండల వ్యాప్తంగా దళితుల ముద్దబిడ్డ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయుల్లో గ్రామంలో ఉన్నటువంటి దళిత మిత్రుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం మంచి శుభ పరిణామం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఉంటే మన ఆరాధ్య దైవమైనదేవుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలోనూ ప్రతి దళితవాడలోనూ ఏర్పాటు చేసుకునే దిశగా మండల వ్యాప్తంగా కాక జిల్లా నలమూడిల లో ఉన్నటువంటి దళిత కాలనీ యందు ఏర్పాటు చేసుకోవడానికి సన్నదము కావాలని దళిత సంఘాల నాయకులు ఉపన్యాసం ప్రసంగించారు, జిల్లాస్థాయిలో నుండి విచ్చేసిన నాయకులకు ఆగ్రామ అంబేద్కర్ కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. అనివార్య కార్యక్రమాల వలన జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనలేకపోవడం చింతించదగ్గ విషయము, అంబేద్కర్ విగ్రహం భూమి పూజలో పాల్గొన్న దళితయువజన సంఘం నాయకులు అంబేద్కర్ యువజన సంఘంయూత్ కమిటీ అధ్యక్షులు కిరణ్, గౌరవ అధ్యక్షులు చైన్న రాయుడు, పెన్నోబులేస్, మీనుగ గోపాల్, మహేష్, రాజు, నరసింహ, రామాంజి, ఎర్రి స్వామి, ఆదినారాయణ, గ్రామ పెద్దలు ఎస్సీ కాలనీ వాసులు వివిధ గ్రామాల సంబంధించిన దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - హిందూపురం : కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అమానుల్లా ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి జరిపారు. ఈ కార్యక్రమానికి బాలాజీ మనోహర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏపీసీసీ స్పోక్స్ పర్సన్ హిందూపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ మాట్లాడుతూ, ఇవాళ దేశంలో టెక్నాలజి పెద్ద ఎత్తున సాంకేతిక విప్లవం వచ్చింది అంటే, నాడు రాజీవ్ గాంధీ వేసినటువంటి మార్గమని, యువతను భారత ఎన్నికల్లో భాగస్వామ్యం చేసి పరిపాలనలో యువత ఉండాలని, 18 సంవత్సరాల వయసు కలిగిన వారందరికీ ఓటు హక్కు కల్పించిన దూర దృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో మహిళలకు నాయకత్వం కల్పించి, మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చినటువంటి గొప్ప సంస్కరణ వేత్త, దేశాన్ని ముందు చూపుతో రాజీవ్ గాంధీ నడిపించారన్నారు. ఈ కార్యక్రమంలో యూనిస్, జలీల్, రవూఫ్, మహబూబ్ బాషా, అజ్మతుల్లా, రఫిక్, ముబారక్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు చేసిన అరెస్టు చేయాలి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తెలిపారు. ఈమేరకు ఆదివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. జర్నలిస్టులపై దౌర్జన్యం చేసిన ఎంపి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని, అర్హులైన జర్నలిస్టుల ందరికీ అక్రెడిటేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లుఎస్పీలకు వినతిపత్రాలు అందజేసెందుకు పిలుపునిచ్చిన ఏపియు డబ్ల్యుజే పిలుపుకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తామని జాఫర్ పేర్కొన్నారు.

వాలంటీర్లకు వందనం

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలం వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల వైయస్సార్సీపి ఎంపీటీసీలకు,సర్పంచులకు,వైయస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజాప్రతినిధులకు, సోమవారం విడపనకల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి ఏడాది నిర్వహించే వాలంటీర్ల పురస్కారాలలో భాగంగా వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపీ ఇన్చార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి హాజరు కావడం జరుగును.కావున ప్రతి ఒక్కరూ ఇదే ఆహ్వానంగా భావించి,ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవి శ్రీనివాసులు ఎంపిపి కరణం పుష్పవతి భీంరెడ్డి జడ్పీటీసీ హనుమంతు కన్వీనర్ బసన్నజేసిఎస్‌కన్వీనర్‌భరత్‌రెడ్డి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు తెలిపారు.

నేటి నుండి వేరుశనగ విత్తన సరఫరా

విశాలాంధ్ర - మద్దికేర : మద్దికేర ఖరీఫ్ 2023 సంవత్సరానికి 40% రాయితీపై వేరుశనగ విత్తనాలు సరఫరా చేస్తున్నామని మద్దికెర మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి హేమలత తెలిపారు. కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో తమ మొక్క పాస్ పుస్తకాలు తీసుకెళ్లి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఒక క్వింటానికి పూర్తి ధర 9300 రూపాయలు కాగా, ప్రభుత్వం 3720 రూపాయలు రాయితీ ఇవ్వగా, రైతు 5580 రూపాయలు చెల్లించాలి.అర్ధ ఏకరాకు ఒక విత్తన సంచి, ఒక ఎకరా లోపల ఉంటే 2 విత్తన సంచులు, ఒక ఎకరా పైన ఉంటే 3 విత్తన సంచులు రాయితీపై ఇవ్వబడును. కావలసిన రైతులు ఈ అవకాశం వినియోగించుకోవలసినదిగా కోరడమైనది. కావలసిన రైతులు వారి యొక్క పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ మరియు ఫోన్ నెంబర్ తీసుకొని పేర్లు నమోదు చేసుకోవాలి అని వ్యవసాయ అధికారిణి శ్రీమతి హేమలత తెలిపారు.

పిడుగు పడి ఎద్దు మృతి

విశాలాంధ్ర - మద్దికేర : మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో ఆదివారం సాయంత్రం సమయంలో కురిసిన వానలో పిడుగు పడి చెట్టు కింద కట్టివేసిన రైతు లక్ష్మన్న ఎద్దు పిడుగుపాటుకు మృతి చెందింది. పిడుగు పడి చనిపోయిన ఎద్దును చూసుకున్న రైతు లక్ష్మన్న దీన స్థితిలో ఉన్నాడు. ఎద్దు ఇలా అతాటగా పిడుగుపాటుకు బలి కావడం చాలా బాధాకరంగా ఉందని రైతు దిగులు చెందుతున్నాడు. రూ70 వేలు రూపాయలు ఖర్చుపెట్టి తెచ్చుకున్న ఎద్దు ఉరుములు పడి మృతి చెందడంతో చాలా బాధాకరంగా ఉందని.ప్రభుత్వం ఏదైనా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆ రైతు కోరారు.

కుక్కదాడిలో ఇద్దరు చిన్నారులకు గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామంలో కుక్క దాడిలో కడప జిల్లా కొర్రపాడు గ్రామానికి చెందిన హిమజ అనే చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. చాగలమర్రి పట్టణంలోని ఒకటో వార్డులో కుక్క దాడిలో యూసూవ్ అనే బాలుడికి గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరు చిన్నారులకు చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు అందించారు. కడప జిల్లా కొర్రపాడుకు చెందిన రామ్మోహన్ కుమార్తె హిమజలు ద్విచక్రవాహనంలో క్రిష్ణాపురం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా గొడిగనూరు చేరుకోగానే కుక్కలు ద్విచక్రవాహనం వెంటబడి చిన్నారిపై దాడి చేశాయి. చిన్నారి కాలుకు తీవ్రంగా గాయాలయ్యాయి.

బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఈ నెల 11న ఎమ్మిగనూరు పట్టణంలో బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే బీసీ గర్జన సభను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు జయరాజు, ప్రధాన కార్యదర్శి ఎర్రన్న, జిల్లా నాయకులు బోయ గూడిసె చంద్రన్న, జిల్లా ఉపాధ్యక్షులు సామేలు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బోయ రవికుమార్ లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో బహుజన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీసీ గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కావున ఈనెల 11న కుర్ణి కళ్యాణ మండపం నందు జరిగే బీసీ గర్జనకు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

మట్టిలో మాణిక్యం...రైతు బిడ్డకు డాక్టరేట్ పట్టా

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం మండలంలోని 74ఉడేగోళం జిల్లా పరిషత్ ఉన్నత తెలుగు పాఠశాల సహాయకులుగా సేవలందిస్తున్న నగేష్ మారు మూల గ్రామంలో చదువుకున్న రైతుబిడ్డ చదువుల తల్లి బిడ్డగా తెలుగు భాషకు వన్నె తెచ్చి తెలుగు భాష సాహిత్యం పీహెచ్డీ చేస్తే డాక్టరేట్ అవార్డును పట్టా పొందినారు. అనంతపురం జిల్లా కుందుర్పి మండలం తూముకుంట గ్రామానికి చెందిన అంజినమ్మ, మల్లికార్జున దంపతుల 4వ సంతానం నాగేష్‌బాబు చదు వుల తల్లి బిడ్డగా ఇతను 1985 ఫిబ్రవరి 28వ తేదీన తూముకుంటలో జన్మించారు. పుట్టినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచెలుగా ఎదిగాడు. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు తూముకుంట ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యాభ్యాసం చేసి 6వ తరగతి నుండి10వ తరగతి వరకు బెస్తరపల్లి ప్రైవేట్ పాఠశాలలో చదివారు. ఇంటర్మీడియట్ ను ప్రభుత్వ జూనియర్ కళాశాల కుందర్పిలో చదివి ఆ తర్వాత బిఏ స్పెషల్ తెలుగును ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అనంతపురంలో పూర్తి చేశారు. ఎంఏ తెలుగును యోగి వేమన విశ్వవిద్యాలయం కడపలో పూర్తి చేశారు. తెలుగు పండిట్ ట్రైనింగ్ ను ఉరవకొండ లోని రాధిక టిపిటి కళాశాలలో పూర్తి చేశారు. ఆ తర్వాత 2014 లో ఎంఫిల్ 2015-2020 లో పీహెచ్డీ పరిశోధనను హైదరాబాదులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం లో పూర్తి చేయడం జరిగింది. ఎం ఫిల్ డిగ్రీ పూర్తి కాగానే యుజిసి వారు నిర్వహించే జాతీయ అర్హత పరీక్షలలో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ జేఆర్ఎఫ్‌ను సాధించాడు. ఆ తర్వాత ఆచార్య పిల్లలమర్రి రాములు పర్యవేక్షణలో "రాయలసీమ ఆధునిక కవిత్వం ప్రాంతీయ చైతన్యం"(1986-2015) అనే అంశం మీద పరిశోధన కొనసాగించాడు. పరిశోధన కొనసాగిస్తూ ఉండగానే తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీ-2017 లో రంగారెడ్డి జిల్లాలో తెలుగులో రెండవ ర్యాంకు సాధించి తెలుగు పండితుడిగా సంవత్సరం పాటు పనిచేశాడు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 2018 డిఎస్సీలో మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. స్కూల్ అసిస్టెంట్ తెలుగు విభాగంలో జిల్లా ప్రథమ ర్యాంకు, లాంగ్వేజ్ పండిట్ తెలుగులో 2వ ర్యాంకు ఏపి మోడల్ స్కూల్ లో టిజిటి తెలుగు గా ఎంపిక అయ్యాడు. ప్రస్తుతం 74 ఉడేగోళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులు గా పనిచేస్తున్నాడు. ఉద్యోగం చేస్తూనే రాయలసీమ ఆధునిక కవిత్వం పై పరిశోధన కొనసాగిస్తూ సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయ తెలుగు శాఖకు 2023లో సమర్పించినందుకు విశ్వవిద్యాలయ పరిపాలన తెలుగు శాఖ నుండి డాక్టరేట్ పట్టాను ప్రధానం ఇవ్వడంజరిగింది. పరిశోధన సమయంలో రాయలసీమ జిల్లాలకు చెందిన కవులు, రచయితలు, మేధావులు వారి విలువైన సమాచారం, గురువులు పిల్లలమర్రి రాములు గారి సూచనలు, అందించిన సహకారం వల్లనే పరిశోధన చేయగలిగానని నాగేష్ బాబు తెలియ జేశారు పిహెచ్‌డి అవార్డును ప్రకటించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుభాషా సాహిత్యం కవిత్వంలో డాక్టరేట్ పట్టా తీసుకోవడం చాలా ఆనందంగా, గౌరవంగా, బాధ్యతగా ఉందని, రాయలసీమలో ఎంతోమంది కవులు, రచయితలు వెలుగులోకి రాని వారి రచనలు మరియు కవిత్వాన్ని అధ్యయనం చేసి ఆధునిక కవిత్వం ఎలా ప్రజల్లోకి తీసుకువెళ్లాలి, ప్రజలకు అందించాలి, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ కవిత్వాన్ని పరిశోధించానని తెలియజేశారు. ఉన్నత విద్యవైపు ముందుకు నడిపించిన కుటుంబ సభ్యులు మరియు సహాయ సహకారాలు అందించిన ఆచార్యులకు గురువు లకు, ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మా తండ్రి మల్లికార్జున నేను డిగ్రీ చదివేటప్పుడు అనారోగ్యంతో చనిపోగా మా అమ్మ మా అన్న నా ఉన్నత విద్య కోసం కష్టపడి చదివించారని అలాగే మా కుటుంబ సభ్యులు కూడా నా చదువు కోసం ఎంత గొప్పగా ప్రోత్సాహం అందించారని నాగేష్ బాబు తెలిపారు.

వివాహాది శుభకార్యాలకు హాజరైన పలువురు రాజకీయ నాయకులు

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గంలో ఆదివారం రోజున పలు వివాహ కార్యక్రమాలు వేడుకల్లో పాల్గొన్నారు రాయదుర్గం ప్రభుత్వ కాపు రామచంద్రారెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రోజున పార్టీ నాయకులు కార్యకర్తలు కణేకల్ మండలం కొంతనా పల్లి గ్రామం మొలకమ్మురు తాళికేర తదితర గ్రామాలలో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. మూడుముళ్లతో ముడిపడిన మీ బంధం సుఖ సంతోషాలతో సాగాలని జీవితంలో వివాహం ఒక మధురానుభూతిని నాటి ఆనందాలను నెమరు వేసుకుంటూ జీవనం సాగించాలని అందుకు ఆ భగవంతుడు మీకు ఎల్లవేళలా తోడుగా ఉండాలని నూతన దంపతులను కాపు రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి కలహాలకు తావివ్వకుండా మీ తర్వాత దంపతులకు ఆదర్శంగా నిలవాలని కాపు రామచంద్రారెడ్డి నూతన జంటలను ఆశీర్వదించారు.

రాప్తాడు : మండలంలోని రామినేపల్లి గ్రామానికి చెందిన మన్నల (బోయ) రాధమ్మ, శ్రీనివాసులు దంపతుల కుమార్తె పావని, అల్లుడు పరమేష్ వివాహం ఆదివారం జరగగా టీడీపీ మాజీ మంత్రి పరిటాల సునీత, అనంతపురం నగరం మాజీ మేయర్ మదమంచి స్వరూప, మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి యర్రగుంట నారాయణ స్వామి, ఇతర నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు కుటుంబంతో సంతోషంగా జీవనం సాగించాలని దీవించారు.

విడపనకల్లు : మండలం కరకముక్కల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న కుమారుడు ఎల్లప్ప వివాహానికి హాజరై,నూతన వధూవరులను ఆశీర్వదించిన విడపనకల్ మండల వైసీపీ నాయకుడు కరణం భీమిరెడ్డి, సర్పంచ్ రామాంజ నేయులు రెడ్డి, ఎంపిటిసి మల్లికార్జున, కరకముక్కల వైసీపీ నాయకులు రాము రెడ్డి, జగదీష్, మహేష్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాండిల్ మెమోరియల్ ర్యాలీ ప్రారంభం

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : అంతర్జాతీయ కాండిలైట్ మెమోరియల్ డేని పురస్కరించుకొని ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిశ్శబ్ద కొవ్వొత్తుల ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వీరబ్బాయి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ... హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష లేకుండా వారు కూడా మనలో ఒకరిగా ఉండేలా చూడాలని కోరారు. అంతర్జాతీయ క్యాండిల్ లైట్ డే ర్యాలీని ప్రతి ఏటా మే నెల మూడవ ఆదివారం నాడు ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని, వల్ల అసువులు బాసిన వారిని స్మరించడం హెచ్ఐవి తో జీవిస్తున్న వారిని ఆదరణ హెచ్ఐవిత జీవిస్తున్న వ్యక్తుల హక్కులు అలాగే హెచ్ఐవి కొత్తగా ఎవరికి గురికాకుండా చూడటం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రారంభమై తెలుగు తల్లి తెలుగు తల్లి కూడలి వరకు వెళ్లి తిరిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీబీ ఆఫీసర్ డాక్టర్ అనుపమ జేమ్స్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ సిరప్ప, అనంత నెట్వర్క్ పాజిటివ్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు, జిల్లా సూపర్వైజర్ జి వి రమణ, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సత్యనారాయణ, నారాయణస్వామి,షేర్ ఇండియా సుధాకర్, లింక్ వర్కర్స్ ప్రోగ్రాం రమేష్, ఓఆర్డి కేర్, వాలంటరీ హెల్త్ సర్వీసెస్, అనంత నెట్వర్క్ సిబ్బంది, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, ఆశలు, ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు, ఇతర స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది దాదాపు 250 మంది పాల్గొన్నారు.

ఇంటర్‌కు మోడల్ స్కూల్ దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - రాప్తాడు : 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పాసై ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మజాదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీ నుంచి జూన్7వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఏపీ మోడల్ స్కూల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ఓసి, బీసీ విద్యార్థులకు రూ. 200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150లు ఆన్లైన్లో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరవ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 24వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన అనంతరం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్లో తగిన వివరాలను సమర్పించాలన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం నియోజకవర్గంలోని ఆదివారం రోజున గుమ్మగట్ట మండల కేంద్రంలో కాపు రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో కిమ్స్ సమీరా హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాపు రామచంద్రారెడ్డి హాజరై అక్కడ జరుగుతు న్నటువంటి వైద్య పరీక్షలను పరిశీలించి అక్కడికి వచ్చినటువంటి ప్రజలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుంటూ ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

విశాలాంధ్ర - తలుపుల : మండల పరిధిలో ఉన్న బత్రేపల్లి వద్ద ద్విచక్ర వాహనదారుని ఇంతియాజ్ 15 సంవత్సరాలు సన్నాఫ్ చాన్ బాషా ఆర్టిసి బస్సుకు డి కొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు వివరాలకు వెళ్తే కదిరి నుండి ద్విచక్ర వాహనదారుడు ఇంతియాజ్ పులివెందులకు వెళుతుండగా పులివెందుల నుండి కదిరికి వెళ్తున్న ఆర్టీసీ అల్ట్రా బస్సుకు వాటర్ ఫాల్స్ దగ్గర ద్విచక్ర వాహనదారిని ఆర్టీసీ బస్సుకు ఢీకొని సుమారు రెండు మీటర్ల దూరం ఈడ్చికెళ్ళిన ఘటన జరిగింది. విషయం తలుపుల పోలీసులు పోలీసులకు తెలియడంతో స్థానిక ఎస్సై మక్బూల్ బాషా హుటాహుటిన అక్కడికి చేరుకొని వివరాలు కరెన్సీ. మృతి చెందిన వ్యక్తి కదిరి పూల వ్యాపారం చేసుకొని జీవనం కొనసాగిస్తున్న చాంద్ బాషా కుటుంబం వారికి తెలియజేసి పోస్టార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి మృతి దేహాన్ని తరలించి కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నామని ఎస్సై తెలియజేశాడు.

రైతంగ పోరాట యోధులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరావు వర్ధంతి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు రైతాంగా పోరాట యోధులు కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు గారి మూడవ వర్ధంతి సందర్భంగా ఎమ్మినూరు పట్టణ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపనగౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సత్తన్న, మంత్రాలయం సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ నాయకులు బాలు, సుంకన్న, పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది.కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు బాల్యం నుండి కమ్యూనిస్టు భావాలను ఆకలింపు చేసుకొని అన్యాయాలను ఎదిరించడం ప్రారంభించారు. నూజివీడు తాలూకాలో దారి డొంక లేని ఒక మారుమూల గ్రామం గుడిపాడు లో ఆయన జన్మించారు. కనీసం స్కూలు అవకాశాలు కూడా లేని ఈ గ్రామంలో ఒక మనిషి భుజాల మీద ఎక్కించుకుని ఈయనను ప్రతిరోజు స్కూల్కి తీసుకు వెళ్లేవారు. అలా ముసునూరు హైస్కూల్లో చదువుకుంటూ ఏఐఎస్ఎఫ్ సభ్యునిగా చేరి ఉద్యమ ప్రస్థానం ప్రారంభించారు. ముసునూరు హైస్కూల్లో ఏ ఎస్ ఆర్ కృష్ణ,అట్లూరి బసవ రెడ్డి, అట్లూరి రాజేశ్వరరావు, పాలడుగు వెంకటరావు (మాజీ మంత్రి), పాలడుగు ధర్మ లింగారావు గారు తదితరులు ఈయనకు సహచరులుగా ఉన్నారు. ఉద్యమ నేపథ్యంలో ముసునూరు హైస్కూల్ నుండి సస్పెండ్ చేయగా ఏలూరులో చదువు కొనసాగించారు. తరువాత కాలంలో విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాలలో డిగ్రీ చదివారు. అక్కడ కొల్లి నాగేశ్వరరావు తో పాటు ఈడ్పుగంటి నాగేశ్వరరావు, పొట్లూరి నాగేశ్వరరావు, పువ్వాడ నాగేశ్వరరావు తదితరులతో కలిసి విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ సాగిన విశాఖ ఉక్కు ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా కీలక పాత్ర వహించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో ఆరు మాసాల పాటు శిక్ష అనుభవించి జైలు జీవితం గడిపారు. తరువాత ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా పనిచేస్తూ జిల్లాలో యువజన ఉద్యమం నిర్మాణానికి కృషి చేశారు. కృష్ణా జిల్లా కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శిగా, తరువాత కార్యదర్శిగా ఎన్నికై సుదీర్ఘ కాలం పాటు జిల్లాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో కీలక భూమిక వహించారు. ఈ కాలంలోనే కనిమర్ల, పర్వతాపురం పోరాటాన్ని ప్రారంభించడం, తరువాత చెట్టు పట్టాల కొరకు ఉద్యమాన్ని జిల్లాలో 22 కేంద్రాలలో నిర్వహించి పేదలకు భూములు సాధించడంలో కీలక భూమిక వహించారు. రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గా రాయలసీమకు కృష్ణా జలాలు అందించాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి విజయం సాధించారు.మాన్సాంటో వంటి బహుళ జాతి కంపెనీలను ఎదుర్కొని రైతుల పక్షాన నిలిచి విజయం సాధించారు. వ్యవసాయ రంగ సమస్యల పైన, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం పైన పలు గ్రంథాలు రచించారు. రైతు సమస్యలపై అనేక వ్యాసాలు రాశారు. ఏ పనిని చేపట్టిన పట్టు విడుపులు లేకుండా ఆహారహం కష్టించి ఫలితాలు సాధించటం కామ్రేడ్ కొల్లి పట్టుదలకు నిదర్శనం. స్వార్థ చింతన లేకుండా ప్రజల కోసం తుదికంటా పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ కొల్లి నాగేశ్వరరావు గారి జీవితం ధన్యం వారు తెలిపారు.

ఎమ్మెల్యేకు రోడ్ల సమస్య కనిపించడం లేదా...?

- నాలుగేళ్లుగా రోడ్లు లేక ఇబ్బందులు
- ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర బ్యూరో- శ్రీ సత్యసాయి: ప్రతిరోజు గుడ్ మార్నింగ్ అంటూ హడావిడి చేసే ఎమ్మెల్యే కేతిరెడ్డికి గ్రామాల్లో రోడ్ల దుస్థితి కనిపించడం లేదా అని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రశ్నించారు. గత నాలుగేళ్లుగా కొన్ని గ్రామాలకు సరైన రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీరామ్ అన్నారు. ఆదివారం ముదిగుబ్బ మండలం దొరిగల్లు గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామస్తులు శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికారు భారీ ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళ్లారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకాల కింద,మంజూరైన రోడ్లు నేటికీ పూర్తి కాని విషయాన్ని స్థానిక నాయకులు వివరించారు. ప్రభుత్వం నుంచి రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు కాక కొత్త రోడ్లు ముందుకు సాగక అప్పటికే ప్రారంభమైన రోడ్లు అర్థాంతరంగా నిలిచిపోయాయని చెప్పారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 36 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు నిధుల్లేక,నిలిచిపోయాయన్నారు. కొన్ని గ్రామాల్లో కంకర తేలిన రోడ్లతో కనీసం ద్విచక్ర వాహనం పోయే పరిస్థితి కూడా లేదన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రపంచంలో అన్ని విషయాల గురించి మాట్లాడుతారు కానీ నియోజకవర్గంలో ఇంత అధ్వానంగా ఉన్న రోడ్ల గురించి ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. మరోవైపు స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగ అధికారులపై ఒత్తిడి తెస్తామని. అలాగే మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని శ్రీరామ్ హామీ ఇచ్చారు. మరోవైపు పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ అని. ఇన్ని రోజులు పార్టీని అధికారంలోకి,తీసుకురావడంలో బీసీల పాత్ర ఎక్కువగా ఉందని శ్రీరామ్ అన్నారు. పరిటాల కుటుంబానికి బీసీలు వెన్నెముకగా నిలిచారని మరోసారి ధర్మవరంలో టిడిపి జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కరణం ప్రభాకర్, టీడీపీ పట్టణ అధ్యక్షులు తుమ్మల మనోహర్ నాయుడు, సీనియర్ నాయకులు బాబు, తుమ్మల సూరి వినోద్, గడ్డం మోహన,అశోక్,టీడీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

స్టోర్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని ఎర్రగుంట వై జంక్షన్ దగ్గర ఆదివారం ఉదయం అనంతపురం రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ కె ఈశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు సీఐ.. సాయిప్రసాద్ ఎఫ్ఆర్వో.. యామిని సరస్వతి స్థానిక మండల రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా వాహనంలో తరలిస్తున్న స్టోర్ బియ్యాన్ని పట్టుకొని సీ చేయడం జరిగిందని వారు తెలిపారు. వాహనాల తనిఖీలు 172.20 క్వింటాల స్టోర్ బియ్యాన్ని సీజు చేయడం జరిగిందని తెలిపారు. ఎయ్చర్ వాహనాన్ని కూడా షేర్ చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక సిఎస్‌డిటి లక్ష్మీదేవి చట్టపరమైన చర్యలు నిమిత్తం స్టోర్ బియ్యంతో పాటు వాహనాన్ని కూడా స్థానిక తహసిల్దార్ కార్యాలయమునకు తరలించడం జరిగిందని తెలిపారు. తదుపరి నిందితులైన పిడిఎస్ బియ్యం వ్యాపారి బి రమేష్ నాయక్ అడవి బ్రాహ్మణపల్లి గ్రామం ముదిగుబ్బ మండలం, బోయ నరసింహులు ఎర్రగుంట గ్రామం రాప్తాడు మండలం, వాహన యజమాని కిరణ్ కుమార్ రెడ్డి తండ్రి నల్లపరెడ్డి వాపసంద్ర లపై చిక్కబల్లాపూర్ కర్ణాటక రాష్ట్రంలపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

మెడిటేషన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు లోని దర్గా వీధిలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మెడిటేషన్ సెంటర్ ను ఆదివారం పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని అందులో వారి ప్రార్థనలు ప్రశాంత జీవనం కొరకు ఉపయోగించుకోవాలన్నారు. మంచి మార్గంలో ప్రతి ఒక్కరూ జీవించాలని సూచించారు. మంచి మార్గంలో నడుచుకుంటే జీవితము ఎంతో ఆనందంగా సాగిపోతుందన్నారు. వీరి సేవలను కూడా ఆయన కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యేని వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు, గ్రామ ప్రజలు, రిటైర్డ్ టీచర్ శివారెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, నాగరాజు, షాజహాన్, జక్కంపూడి చలపతి, నాగభూషణ్, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనింగ్ డిఎస్పి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ధర్మవరం డిఎస్పీగా శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, ఇటీవల ధర్మవరం నుండి డిఎస్పీగా ఎంపికైన సాకే మహేందర్ ప్రస్తుతం అనంతపురంలో శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా తన సొంతూరు ధర్మవరంలో గల శ్రీనివాసుల్ని ఆదివారం సాయంత్రం గౌరవపూర్వకంగా మాజీ కౌన్సిలర్, తండ్రి సాకే చిన్నకృష్ణలు కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ట్రైనింగ్ పొందుతున్న షాకే మహేందర్తో కొద్దిసేపు శిక్షణ యొక్క సంగతులను అడిగి తెలుసుకున్నారు. మీ హయాంలో ధర్మవరంలో శాంతి భద్రతలను నెలకొల్పాలని వారు కోరారు. తదుపరి స్థానిక డిఎస్పి శ్రీనివాసులు కూడా శిక్షణ పొందుతున్న సాకే మహేందర్ ను అభినందిస్తూ శిక్షణలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

అకాల వర్షం... అరటి తోట నష్టం

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : మండల పరిధిలోని దేమకైతే పల్లి

పంచాయతీలో గల కొర్లకుంట గ్రామంలో ఆదివారం అకాల వర్షంతో రామకృష్ణారెడ్డి అను రైతుకు అరటి తోట రూ20 లక్షలు నష్టము వాటిల్లిన సంఘటన చోటుచేసుకుంది. ఇందులో భాగముగా రైతు మాట్లాడుతూ పంట చేతికి అందే సమయంలో గాలి వాన చోటు చేసుకోవడంతో బరువు తట్టుకోలేక చెట్లు అన్నియు నేలకొరిగి అపార నష్టం కలిగించాయి. అప్పుచేసి, బంగారము తాకట్టు పెట్టి, తోట వేశామన్నారు. ఇలా అకాల వర్షంతో అపార నష్టం జరుగుతుందని అనుకో లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు స్పందించి పంట నష్టాన్ని గుర్తించి నాకు న్యాయం చేయాలని ఆయన కోరుతున్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర బ్యూరో - శ్రీ సత్యసాయి : ముదిగుబ్బ మండల పరిధిలోని

ఉన్న ఆరు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి ఇటీవలే 10వ తరగతి ఫలితాలలో మంచి ఉత్తీర్ణత సాధించిన మండలంలోని ఒకొక్క పాఠశాల నుండి టాప్ 3 స్థానాలలో ఉత్తిర్ణత సాధించిన విద్యార్థులకు 6,000, 5,000, 4,000 చెప్పున 19 విద్యార్థులకు ఆదివారం ధర్మవరం నియోజకవర్గం సామాజికవేత గడ్డం రాజగోపాల్ విద్యార్థులకు బహుమతులు ఇచ్చి,విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోచదివే విద్యార్థులు, ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించారని, భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అయన తెలియజేసారు. విద్యార్థులు చదువు విషయంలో ఎక్కడే కానీ రాజీ పడకుండా కష్టపడి చదివి ఉన్నత చదువులలో కూడా మంచి ఫలితాలు తెచ్చుకొని తద్వారా గ్రామానికి, మన మండలానికి, మన నియోజకవర్గనికి, జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని తెలియజేశారు.విద్యార్థులకు ఎల్లప్పుడూ అన్ని విధాలా తన సహాయ సహకారాలు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఖత్న కార్యక్రమమునకు స్పందన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్ వద్ద గల అమృత సాయి హాస్పిటల్ లో ఆదివారం హాస్పిటల్ యాజమాన్యం, డాక్టర్ అబ్దుల్ కలాం, అంజుమాన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత కత్న కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖ త్న కార్యక్రమానికి 40 మందికి నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ముప్ముందు కూడా నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమృత సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మహేశ్వరి సిస్టర్లు జయ, పద్మ పాల్గొన్నారు.

దొంగ నోట్ల ముద్రణ వెంటనే ఆపాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : నియోజకవర్గమైన ధర్మవరంలో దొంగ నోట్ల చలామణిని ముద్రణ ను వెనివెంటనే ఆపాలని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ధర్మవరమును కేంద్రంగా చేసుకొని దొంగ నోట్ల చలామణి జరుగుతోందని వారు తెలిపారు. 2009 అండ్ 2014 లో 500 రూపాయల దొంగ నోట్లు రావడంతో ప్రజలు తీవ్రంగా భయపడి పోయారని తెలిపారు. తిరిగి ధర్మారం నుండి దొంగ నోటు చలామణి అవుతున్న సంబంధిత అధికారులు పట్టి, పట్టినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు కావలసింది అభివృద్ధి మాత్రమేనని నకిలీ, దొంగ నోట్లు కాదని తెలిపారు. దొంగ నోట్ల ను పోలీసులు నివారించవలసి ఉందని, ఆ నివారణ బాధ్యత పోలీసులు దేనిని వారు గుర్తు చేశారు. అసలు ధర్మవరంలో ఈ దొంగ నోట్లను ఎక్కడ ముద్రిస్తున్నారు?ఎలా చలామణి చేస్తున్నారు ?అనే దానిపైన పోలీసులు ప్రత్యేక నిఘా పెడితే గాని సమస్య తీరదని వారు సూచించారు. ఈ దొంగ నోట్ల ముద్రణ చలామణిపై నేడే ఎస్పి కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఇక్కడి దొంగ నోట్ల తతంగానంత కూడా కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలిపి, సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చికిచెర్ల అరవింద్ రెడ్డి,గిరిధర్, తుంపర్తి పరమేష్, శీన, డిష్ రాజు, రాప్తాటి రాము, లక్ష్మీనారాయణ,నబీ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

విశాలాంధ్ర - శెట్టూరు : జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యభాసం1997-98 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. శెట్టూరు గ్రామంలో ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గురువుని అందరినీ పూలమాలతో పూలతో చల్లుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఏర్పాటుచేసిన సమావేశం మాట్లాడుతూ ఆనాటి పాఠశాలలో మరుపురాని మధురమైన క్షణాలు ఎన్నో ఉన్నావని, గురువులు విద్యతోపాటు, సమాజంలో ఎలా బతకాలని నేర్పిన మహోన్నతమైన గురువులని వారందరికీ పాదాభి వందనాలని తెలియజేశారు. గురువులు తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞానంతోనే సమాజంలో గౌరవంగా బతుకుతున్నామని, పూర్వ విద్యార్థులు తెలియజేశారు. పూర్వ విద్యార్థుల అపురూప కలయిక ద్వారా చదువుల తల్లి ఒడిలో విద్యను అభ్యసించి వేరు వేరు చోట్ల స్థిరపడి తాము ఎక్కడ జీవిస్తున్న దాదాపుగా 25ఏళ్ల తర్వాత మేము చదివిన పాఠశాలలో మా గురువులతో ఇలా కలవడం చాలా సంతోషకరమైన విషయం అని పూర్వ విద్యార్థులు తెలియజేశారు. నాటి యువత ఆసక్తిగా వినడమే కాకుండా ఆ ప్రదేశంలో తిరిగే అల్లరి చేసిన గుర్తులను మరోసారి స్మరించుకున్నారు. వెరీ వెరీ ప్రాంతంలో స్థిరపడి సొంత ఊరుని పరిచయం చేసుకున్న ఆనందంలో మురిసిపోయారు. గురువులతో కలిసి ఆనాటి బంధాలు అతుక్కునిపోయేలా తమ ఆత్మీయులను యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. డప్పు వాయిద్యాలు మధ్య గురువులకి ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హిందీ టీచర్ ఇషాక్ , వేణుగోపాల్, రామానుజన్ రెడ్డి, మల్లేష్ రెడ్డి, పూర్వ విద్యార్థులు శ్రీవిద్య, రత్నమ్మ, వసుంధర, శేఖర్, వీరభద్ర, అస్లాం భాష, ధనుంజయ, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి త్రాగునీటి బోర్ ఏర్పాటు

విశాలాంధ్ర - అమడగూరు : మండల పరిధిలోని మహమ్మదాబాద్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న మాతృ వృద్ధాశ్రమానికి మండలంలోని తనకంటి వారి పల్లి కు చెందిన విజయలక్ష్మి, రామ్మోహన్ దంపతులు, ఆదివారం నూతనంగా నిర్మించబోతున్న స్థలంలో ఉచితంగా నూతన బోరు ఏర్పాటు చేశారు. విజయలక్ష్మి, రామ్మోహన్ కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన బోరును వారి చేతుల మీదుగా ప్రారంభించారు. బోర్ చేయడంతో నీరు పుష్కలంగా పడడంతో దాతలు, ఆశ్రమ నిర్వాహకురాలు,గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమడగూరు మండలంలో అతి చిన్న వయసులోనే అరుణ జ్యోతి వృద్ధాశ్ర మాన్ని నెలకొల్పి వృద్ధులకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. మాతృశ్రీ వృద్ధాశ్రమానికి తనకంటి వారి పల్లి గ్రామానికి చెందిన విజయలక్ష్మి, రామ్మోహన్ దంపతులు ఎంతో గొప్ప మనసుతో వృద్ధులకు, ఆశ్రమానికి తాగునీటి సమస్య తీర్చిన ఆ దంపతులను పలువురు అభినందించారు. వృద్ధాశ్రమానికి ఈ దంపతులు గతంలో కూడా ఎన్నో కార్యక్రమాలకు, ముందుకొచ్చి ఆశ్రమానికి ఎంతో సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందించిన ఈ ఆదర్శ దంపతులకు వారి కుటుంబ సభ్యులకు మాతృ వృద్ధాశ్రమం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా బోర్ ఏర్పాటుచేసిన దంపతులకు, ఆశ్రమ నిర్వాకురాలు అరుణ జ్యోతి, గ్రామస్తులు పూలమాలలు పూలమాలవేసి, దుశ్యాల వతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి,నక్కల చిన్నప్ప, డాక్టర్ రమేష్, టైలర్ జయరాం, లక్ష్మి నారాయణ రెడ్డి, క్రిష్టప్ప, తుమ్మలప్ప,గొల్లపల్లి కేశవ,కృష్ణమూర్తి, సరళ, లక్ష్మీకాంతమ్మ, హనుమంత్ రెడ్డి, అంజనప్ప,సుమన్ బాబు,టైలర్ రామాంజనేయులు, మహమ్మదాబాద్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని గుట్ట కింద పల్లి లో గల ఏపీ మోడల్ స్కూల్ అండ్ ఇంటర్మీడియట్ కళాశాలలో మొదటి సంవత్సరము కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరపు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఎంపీసీ/ బైపిసి/ సిఇసి/ఎం ఈసి గ్రూపులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి గ్రూపుకు 40 సీట్లు ఉంటాయని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫీజులు ఎస్సీ, ఎస్టీ వారికి 150 రూపాయలు, ఓసి, బీసీ వారికి 200రూ .లు ఉంటుందన్నారు. ఈనెల 22వ తేదీ నుండి జూన్ 7వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉచిత విద్యతోపాటు కళాశాలలో బోధన మాధ్యమము ఆంగ్లములో ఉండును అని తెలిపారు. విద్యను అభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు. ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పదవ తరగతి లోని ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మా కళాశాలలో ప్రవేశాలు మెరిట్ ద్వారా, రిజర్వేషన్స్ రూల్స్ ప్రకారం సీట్లు ఇవ్వబడుతుందని తెలిపారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్ కాలేజ్ లో చేర్పించేందుకు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అధిక ఫీజులు వసూలు చేస్తే కేసులు నమోదు చేస్తాం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు అధిక ఫీజులను వసూలు చేస్తే, కఠిన చర్యలతో పాటు కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని డీఈవో మీనాక్షి దేవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సెలవుల్లో పాఠశాల అడ్మిషన్లు తరగతుల నిర్వహణ చేపట రాదని తెలిపారు. పాఠశాలల పేర్లతో ముద్రించిన పుస్తకాలను,ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయించరాదని తెలిపారు. తదుపరి ఆయా పాఠశాలల బస్సులో ఫిట్నెస్ విషయంలో డ్రైవర్ల విషయంలో యాజమాన్యాలు తగిన జాగ్రత్తలను పాటించాలన్నారు. పేద విద్యార్థులకు 12-1(సి) ప్రకారం కేటాయించిన అడ్మిషన్లు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ఈ విషయంలో ఏ పాఠశాలకు మినహాయింపు లేదని తెలిపారు. అంతేకాకుండా వివిధ ప్రకటనల ఆకర్షణ పేరుతో కాన్సెప్ట్, టెక్నో, ఇంటర్నేషనల్ పేర్లతో పాఠశాలలను నడిపితే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని వారు సూచించారు.

వలంటీర్లకు సేవా పురస్కార అవార్డులు

విశాలాంధ్ర - ధర్మవరం : మండల పరిధిలోని గ్రామ సచివాలయాల్లో మొత్తం 162 మందికి సేవ పురస్కార అవార్డులు రావడం జరిగిందని ఇన్చార్జి ఎంపీడీవో మమతా దేవి పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవా మిత్రా అవార్డులు 156 మంది వాలంటీర్లకు, సేవా రత్న అవార్డులు ఐదు మందికి రావడం జరిగిందని, ఇందులో చిగిచెర్ల సచివాలయంలో ఇద్దరికీ, నేలకోటలో ఒకరికి, ఏలుకుంట్ల లో ఒకరికి,మల్ల కాలువలో ఒకరికి రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా సేవా వజ్ర అవార్డు చిగిచెర్ల సచివాలయ వాలంటీర్లు ఒకరికి రావడం జరిగిందని తెలిపారు. మొత్తం విరచి 162 మంది వాలంటీర్లుసేవ పురస్కార అవార్డులు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. అతి త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ఏరులై పారుతున్న కర్ణాటక అక్రమ మద్యం

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎక్కడ చూసినా కర్ణాటక మద్యం ప్యాకెట్లు. మండలం కర్ణాటక బార్డరుకు కూతవేటు దూరంలో ఉంది . మండలానికి అతి దగ్గర సమీపంలో ఉన్నటువంటి సరిహద్దు ప్రాంతాలైన బిళ్లురు, బోయపల్లి తదితర గ్రామాలు కర్ణాటక రాష్ట్రంకు చెందిన గ్రామాలు కలవు , నిత్యం ఆగ్రామాల నుండి కర్ణాటక మద్యం సరఫరా జరుగుతున్నట్లు మండల ప్రజలు వాపోతున్నారు , కర్ణాటక మద్యం వ్యాపారం లాభసాటిగా ఉందని, దీనితో పోలీసులు, కళ్ళుగప్పి కర్ణాటక మద్యం మండలంలో పాటు స్థానిక సరిహద్దు గ్రామాల్లో ఏరులై పారుతోంది . అడపా దడపా సెబ్ పోలీసులు , దాడులు చేసి కేసులు నమోదుచేస్తున్నా వాటిని మద్యం విక్రేతలు పట్టిచుకోవడం లేదు. ఎన్ని కేసులు నమోదుచేసిన అంతే ఉత్సహంతో మద్యం వ్యాపారం కొనసాగిస్తున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి. కర్ణాటక మద్యం మండలంలోని వివిధ గ్రామాలలో ఏరులై పారుతోంది . దీని మూలంగా మద్యం తగాదాలు ఎక్కువై పోతున్నాయి.గ్రామాలలో కర్ణాటక మద్యం విక్రయాలు ఎక్కువైపోతున్న పట్టించుకునే నాదుడే కరువయ్యారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కర్ణాటక మద్యం రాకుండా కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

వడగండ్ల వర్షం

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లిలో గాలి వాన బీభత్సవం సృష్టించడంతో

ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం సాయంకాలం ఒక్కసారిగా గాలి వీచడంతో వృక్షాలు కూడా నేలకు ఒరిగాయి. బీభత్సమైన గాలి ఒక్కసారి లేవడంతో రైతులకు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం రైతులు వరి పంట కోత కోయడంతో కళ్ళల్లో ఆరబెట్టారు. అయితే ఆదివారం సాయం కాలం గాలి బీభత్సవం సృష్టించడంతో కోసిన పంటలను కాపాడుకో వడానికి తీవ్రమైన తంటాలు పడ్డారు. అలాగే వడగండ్ల వర్షం కురిసింది.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి



విశాలాంధ్ర - హిందూపురం: శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో పురంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ప్రతిష్టాత్మంగా నిర్వహించడం జరిగిందని, ఆదివారం నాటికి ముగింపు దశకు చేరుకుందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై మాట్లాడామని, ఇదే మీ కర్మ ఫార్మేట్ పూరించడం జరిగిందని, దాదాపు 40 వేల ఫార్మట్లకు సేకరించినట్లు వాటిని కేంద్ర కార్యాలయానికి పంపుతున్నట్లు, ఆదివారం టిడిపి నాయకులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ, హిందూపురం పట్టణం, హిందూపురం రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లోను, గ్రామాల్లో పంచాయతీ, వార్డుల్లో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు తో కలిసి చేయడం జరిగిందని, ఎక్కడకి వెళ్ళినా, ఏ గడపగడపకు వెళ్లిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే నినాదంతో ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకతను వెళ్లగక్కుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కల్పనలోనే ప్రభుత్వం విఫలమైందని, అరకొర పథకాలు రేషన్ కార్డుల ఏరివేత, పింఛన్లు పీకివేత తో ప్రభుత్వం సరిపెట్టుకుందన్నారు. రాష్ట్రంలో బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీల కార్పొరేషన్ల నిధులు ఇవ్వక, ఆయా వర్గాలకు అన్యాయం చేసిందన్నారు. నిత్య అవసర ధరలుతో పాటు డీజల్, పెట్రోల్, గ్యాస్, కరెంట్, ఆర్టీసీ ధరలు, ఇంటి పన్నులు, చెత్త పన్నులు విపరీతంగా పెంచి ప్రజల జీవనం మనుగడకి ప్రమాదంగా ఈ ప్రభుత్వం తయారయ్యిందని పేర్కొన్నారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల నుంచి విశేషమైన స్పందన మద్దతు లభించిందని, తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే, ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలోన్ వచ్చిన సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చర్యలు ఉంటాయని, ప్రజలు తెలుగుదేశం పార్టీ పైన భరోసాను వుంచి తెలుగుదేశం పార్టీని, అధికారం తీసుకురావడానికి తమ మద్దతు నందివ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డిఈ. రమేష్ కుమార్, నాయకుల నాగరాజు, రాష్ట్ర కార్యదర్శిలు షఫీవుల్లా, రామంజినమ్మ, క్లస్టర్స్ అమర్నాథ్, మారుతి ప్రసాద్, వెంకటేష్, తెలుగు మహిళ కార్యదర్శి పరిమళ, నాయకులు భాస్కర్, కిరీకెర మాజీ సర్పంచ్ హెచ్ ఎన్. రాము, శ్రీనివాస రెడ్డి, బిసి పార్లమెంట్ నాయకులు నబీ రసూల్, రవీంద్ర నాయుడు, ప్రసాద్, ఐటీడిపి మహిళ మైనార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, విజయలక్ష్మి, అజ్మతుల్లా, అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి వెంకటలక్ష్మీ, గంగమ్మ, బాలసుబ్రమణ్యం, అశోక్, వాసు, రవి, కే యమ్. బాషా ముక్బుల్, నబి, నరసింహ మూర్తి, రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.